వైఎస్ఆర్-అన్నమయ్య
వార్త
సోమవారం 10 జూన్ 2024

## ఎమ్మెల్యే నారాయణను మర్యాదపూర్వకంగా కలిసిన కొణిదెల గంగాధర్



చిట్వేలి, జూన్ 9, ప్రభాతవార్త: నారాయణ విద్యా సంస్థల అధినేత గంగాధర నెల్లూరు శాసనసభ్యులు పొంగూరు నారాయణను ఆదివారం ఆయన స్వగృహంలో చిట్వేలి మండలం వెంకట రాజుపల్లెకు చెందిన జనసేన పార్టీ నాయకులు కొణిదెల గంగాధర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కూటమి విజయవంలో జనసేన కీలక పాత్ర పోషించిందని పార్టీ విజయానికి కృషి చేసిన జనసైనికులను శాసనసభ్యులు నారాయణ అభినందించారని కొణిదెల గంగాధర్ అన్నారు. మంత్రి పదవి చేపట్టనున్న నారాయణను రైల్వేకోడూరు అభివృద్ధికి సహకరించమని కోరినట్లు గంగాధర్ తెలిపారు.

## జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ రాజును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



రాయచోటి, జూన్ 9, ప్రభాతవార్త: మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి రాయచోటి శాసనసభ సభ్యులుగా ఎన్నికవడంతో తన గెలుపునకు సహకరించిన అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్‌రాజును ఆదివారం మర్యాదపూర్వకంగా రాయచోటి నియోజకవర్గ ఎమ్మెల్యే మండిపల్లి రాం ప్రసాద్‌రెడ్డి కలిసి పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# శభాష్ ముక్కా...మాట నిలబెట్టుకున్నారు

### రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడు

రైల్వేకోడూరు అర్బన్,జూన్ 9,ప్రభాతవార్త
సార్వత్రిక ఎన్నికల సమయంలో అభ్యర్థిగా ప్రిస్టేజీగా నిలబెట్టి అభ్యర్థిని గెలిపించుకున్న విజేత మీరని రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం మంగళగిరిలో టిడిపి కార్యాలయం నందు రైల్వే కోడూరు నియోజకవర్గం నుండి టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి తనయులు విశాల్ రెడ్డి, సాయి వికాస్ రెడ్డిలతో కింజరపు అచ్చెనాయుడుని ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా అచ్చెనాయుడు మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గం టిడిపి బాధ్యతలు చేపట్టి అధిష్టానం వద్ద ఇచ్చిన మాటను నిలబెట్టుకుని శహభాష్ అనిపించుకున్నారని, అచ్చెనాయుడు అన్నారు. నియోజకవర్గంలో కేవలం మూడు నెలల వ్యవధిలోనే ఐదు మండలాల్లోని నాయకులు కార్యకర్తలతో మమేకమై కుటుంబ సభ్యులతో నలుమూలల నుంచి పార్టీని బలోపేతం చేసే విధంగా అభ్యర్థిని విజయవంతంగా గెలిపించుకున్నారని, మన స్ఫూర్తిగా టిడిపి అధిష్టానం రూపానందరెడ్డిని అభినందిస్తోందని ఆయన అన్నారు. 20 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గంలో రాకపోవడం ఒక్కసారిగా ముక్కా రూపానందరెడ్డి బాధ్యతలు చేపట్టినప్పుడే, నియోజకవర్గంలో అత్యంత ముఖ్యమైననాయకులతో చర్చించి, అభ్యర్థిని నిలబెట్టి అధికార పార్టీని ముప్పు తిప్పలబెట్టి రూపానందరెడ్డి తడాఖా చూపించారని,అచ్చెనాయుడు పేర్కొన్నారు.ముఖ్యంగా రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి ప్రథంలో నిలపాలని ఆయన ఆకాంక్షించారు. రూపానంద రెడ్డిని ఘనంగా సన్మానించి అధిష్టానం వద్ద ప్రత్యేకంగా అభినందిస్తూ ముక్కా రూపానందరెడ్డికి అభినందనలు తెలిపారు.ముక్కా కుటుంబంతోనే అభ్యర్థిని విజయవంతంగా గెలిపించారని ఆయన పేర్కొన్నారు.వీరితో పాటు నియోజకవర్గానికి చెందిన టిడిపి, జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర,మణి తిరుపాలు,వేణుగోపాల్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాల అభివృద్దే టిడిపి ప్రభుత్వ ధ్యేయం

### లక్కిరెడ్డిపల్లె ప్రజల రుణం తీర్చుకుంటా ...ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లె,జూన్ 9,ప్రభాతవార్త:
ఎన్నో సంవత్సరాల నుంచి గ్రామీణ ప్రాంత రోడ్లు చాలా అధ్వానం గా ఉన్నాయని గ్రామీణ ప్రాంత రోడ్లు అభివృద్ధి చెందడమే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ ధ్యేయమని రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం మండలంలోని బి.ఎర్రగుడి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బి.ఎర్రగుడి గ్రామానికి విచ్చేసిన రాం ప్రసాద్ రెడ్డికి గ్రామస్తులు టపాసులు బ్యాండ్ వాయి ద్యాలు గజమాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ లక్కిరెడ్డిపల్లె ప్రజలు ఎంతో ఆదరించాలని ఎల్లవేళలా అందుబాటులో ఉండి లక్కిరెడ్డిపల్లె ప్రాంతాన్ని అభివృద్ధి చేసి ఏ కష్టం వచ్చినా అన్ని విదాల ఆదుకుంటామని ఎమ్మెల్యే రాంప్రసాద్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. మండ లంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎంత అభివృద్ధి చేయాలో అంత అభివృద్ధి చేస్తామన్నారు. మండలంలో పాలెంగొల్లపల్లి, పందిల్ల పల్లి, కస్తూరి రాజు గారి పల్లి, దప్పేపల్లి గ్రామాలలో గ్రామీణ రోడ్లు అధ్వానంగా ఉన్నాయని వీటిని తొందరలో పనులు ప్రారం భిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.అనంతరం గ్రామాల వారిగా ప్రజలు పరిచయాలు చేసుకొని రాంప్రసాద్ రెడ్డిని గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల యువ నాయకుడు మాజీ ఎంపీటీసీ మదన్మోహన్, రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, మైనార్టీ నాయకుడు సిద్దక వెంకటరామిరెడ్డి,చికెన్ బషీర్,మసూద్,సోమల వానపల్లి ఆంజ నేయులు, సోడి వెంకటేశ్వర్లు గురుస్వామి, సర్పంచ్ లక్ష్మీనారాయణ, రజాక్, మూగి వెంకట రమణ, రంగారెడ్డి, చిన్నపరెడ్డి, పీరయ్య, ఓబులేష్ పాల్గొన్నారు.



# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



మదనపల్లె, జూన్ 9 ప్రభాతవార్త :
పేదల కోసం ఏర్పాటైన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసమే పనిచేస్తుందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. ఆదివారం ఆయన పట్టణంలో వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. తొలుత జేసిఎం చర్చిలో ప్రార్థనలు జరిపారు. అనంతరం టిడిపి నాయకుల ఆధ్వర్యంలో జరిగిన నీరుగట్టువారిపల్లెలోని చౌడేశ్వరీదేవి ఆలయంలో పూజలు నిర్వహించి అమ్మవారికి 101 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకొన్నారు. అనంతరం ఎన్‌టిఆర్ సర్కిల్‌లో ఎన్‌టిఆర్ విగ్రహానికి పాలాభి షేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా అరాచక ప్రభుత్వానికి చమరగీతం పాడి ప్రజలు సంపూర్ణ మోజార్టీ తో తెలుగుదేశం పార్టీని గెలిపించారన్నారు. ప్రజల అభీష్టం మేరకు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయనున్నట్లు తెలిపారు. ఈనెల 12న అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు తాను ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మెన్ కొడవలి శివప్రసాద్, మాజీ టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ ఎన్.విద్యాసాగర్, టిడిపి పట్టణ అధ్యక్షులు మోడెం సిద్దప్ప, మాజీ కౌన్సిలర్లు నీలకంఠ, పులిమహాలక్ష్మి, రాధా, బాబునాయుడు, ఆర్.ఆంజినేయులు, జేసిబి మధు, ఉప్పు రామచంద్ర, జీవి.నాయుడు పాల్గొన్నారు.

# కాజ్‌వేకు గుంతలు తీసి వదిలివేసిన కాంట్రాక్టర్

### విహార యాత్రకు వెళ్లి కాజ్ వే గుంతలో పడి బాలుడు మృతి

వీరబల్లి,జూన్09, ప్రభాతవార్త :
రాయచోటి ప్రాంతానికి చెందిన షేక్ అద్నాన్(15) అని అబ్బాయి తన కుటుంభ సభ్యులతో కలసి వీరబల్లి మండలం వంగిమళ్ల మార్గానికి వెళ్లే అక్కడ తీసిన గుంతలో ఈతకు వెళ్లి మృతి చెందాడు. విషయాలలోనికి వెళితే షేక్ షాకీర్ అనే తండ్రి తన భార్యను, ముగ్గురు కుమార్తెలను ఒక కుమారుడితో విహారయాత్రకు వెళ్లి అక్కడ సంతోషంగా మాండవ్యనదిలో ఈత ఆడుతున్న నేపథ్యంలో ఈ సంఘటన చోటు చేసుకుంది గత ఫిబ్రవరి నెలలో సుమారు 6కోట్ల వ్యయంతో మండవ్యనదిపై కాజ్‌వే ను నిర్మించుటకు పనులు ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగానే ఈ మాండవ్యనదిలో పునాదుల కోసం లోతుగా దాదాపు 20 అడుగులు గుంతలు తీశారు. అంతటితో ఆ కాంట్రాక్టర్ పనులు చేపట్టకుండా వదిలేశారు. ఇతను లక్కిరెడ్డిపల్లె మండలం దిన్నెపాడు గ్రామానికి చెందిన హరినాధ రెడ్డి అని తెలిపారు. అతను తీసిన గుంతల కారణంగానే నేడు ఒక బాలుని నిండు ప్రాణం బలికొనడం జరిగింది. ఇలా వదిలేయడం వల్లనే ఎంతో మంది ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంది. ప్రతి ఆదివారం మండలంలోని చుట్టుప్రక్కల గ్రామాలలోనే కాక రాయ చోటి తదితర ప్రాంతాల నుండి కుటుంభ సభ్యులతో విహార యాత్ర పేరుతో తమ పిల్లలను ఇక్కడికి తీసుకువచ్చి మాండవ్యనదిలో ఉన్న నీటిలో ఈత ఆడించడం జరుగుతున్నది. ఉదయం వచ్చి సాయంకాలం దాకా సరదాగా గడుపుతూ వెళ్లిపోయేవారు. ఈ సంఘటనకు కారణం పనులు ప్రారంభించి మాండవ్యనదిలో లోతుగా గుంతలు తీసి వదిలివేయడమే అని పలువురు తెలుపుతున్నారు. అక్కడ సంఘటనకు గురి అయిన ఆలుని వెంటనే 108 అంబులెన్స్ సహాయంతో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. అక్కడ బాలుని పరిశీలించిన డాక్టర్లు మృతి చెందినట్లు దృవీకరించారు. దీంతో ఆ కుటుంభ సభ్యులు ఉన్న ఒక్క కొడుకు మృతి చెందడంతో కుటుంభ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

### ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 09, ప్రభాతవార్త:
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కక్ష సాధింపు చర్యలు ఎవరూ చేయకూడదని చెప్పారని, కేవ లం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తామని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. ఆదివారం రహదారులు భవణముల శాఖా కార్యాలయంలో శాసన సభ్యునిగా గెలిచిన మొదటి సమావేశంలో విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి రాష్టాన్ని అప్పులపాటు చేసి వెల్లారని కేవలం 11సీట్లు సాధించారంటే ఎంత దుర్మార్గ మైన పాలన ప్రజలకు అందించారో తేలిం దన్నారు. ప్రొద్దుటూరు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా తనను ఎవరైనా నేరుగా వచ్చి కలవచ్చు అని ఎమ్మెల్యే చెప్పారు. ప్రొద్దుటూరు ప్రజలు తనకు 23వేల ఓట్లు మెజార్టీ సాధించేందుకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి పాల్గొన్నారు.



# విందు కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు

### బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు

రాయచోటి, జూన్ 9, ప్రభాతవార్త
రాజంపేట నియోజకవర్గం టి.సుండుపల్లె మండలంలోని జి.రెడ్డివారిపల్లి పంచాయతీ చప్పిడివారిపల్లికి చెందిన (చప్పిడి రాజా నాయుడు కుమారుడు) చప్పిడి రమేష్ నాయుడు ఇచ్చిన విందు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. చంద్రగిరి నియోజకవర్గం చిన్న గొట్టిగల్లు మండలం చిట్టి చర్ల నగిరి గ్రామంలో వెలసిన శ్రీఎర్రసానమ్మ జాతర సందర్భంగా సూరిబాబు నాయుడు ఇచ్చిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. మరియు రాయచోటి నియోజకవర్గం సంబేపల్లె మండలం ఊటిపాలెం గ్రామంలో అనంతపురం అమ్మవారిని దర్శించుకొని వర్షాలు సమృద్ధిగా కురిసి అందరూ సుఖ సంతోషాలతోఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగింది. జాతర సందర్భంగా బల్లెం శ్రీరాములు నాయుడు, సతీష్, వెంకటేశ్వర్ నాయుడు, కొండమర్ల చంద్ర నాయుడు, కొండమర్ల ప్రసాద్ నాయుడు ఇచ్చిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. మరియు దిగువ అబ్బవరం గ్రామం కావలి వాండ్లపల్లికి చెందిన గోళ్ల విశ్వనాథనాయుడు ఇచ్చిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల ఏకరి మాజీ కార్పొరేషన్ ఛైర్మన్ తరికొండ మురళీధర్ నాయుడు, చిత్తూరు పార్లమెంటు టీడీపీ బీసీ సాధికార సమితి పాల ఏకరి కన్వీనర్ మల్లూరి దేవి స్టేట్ కోఆర్డినేటర్ మల్లూరి జీవన్‌కుమార్ నాయుడు స్టేట్ కమిటీ మెంబర్ బంగారు నారాయణస్వామి నాయుడు సర్పంచ్ నాగచంగమ నాయుడు గౌరవాధ్యక్షులు, మునిరత్నం నాయుడు, వవీర శంకరయ్య నాయుడు (రిటైర్డ్ ఏఎస్పై) మురళీ నాయుడు, నియోజకవర్గ కమిటీ మెంబర్ మురళీమోహన్ నాయుడు, పడమటి భాస్కర్ నాయుడు, పెద్దరెడ్డప్ప నాయుడు, సీతాపతి నాయుడు, సురేష్‌నాయుడు, దిలీప్ నాయుడు, రామయ్య, హరీశ్వర్‌రాజు, కొటికె సుబ్బరామప్ప నాయుడు, గురిగింజకుంట శ్రీనివాసులు నాయుడు, గురిగింజకుంట రెడ్డి మల్లప్ప నాయుడు, వెంకటరామానాయుడు, కసినేని విశ్వనాథ నాయుడు, వెంకటాద్రినాయుడు, దొరస్వామి నాయుడు, నరసింహనాయుడు, కదిరప్ప నాయుడు, శివకుమార్ నాయుడు, సతీష్ నాయుడు, శ్రీరాములు నాయుడు, చంద్రప్ప నాయుడు, దొరస్వామి నాయుడు, సాయికుమార్ నాయుడు, బాలగంగాధర్ నాయుడు, వేపనపల్లి రత్నం నాయుడు, మల్లెం రెడ్డప్పనాయుడు, శ్రీనివాసులు నాయుడు, ఆదిశేఖర్ నాయుడు, గొందిపల్లె భాస్కర్ నాయుడు, సిద్దయ్య, శివయ్య పాల్గొన్నారు.



# అంతరించిపోతున్న దేశవాళి పశుసంపద

### మదనపల్లె నియోజకవర్గంలో పెంపకంపై ఆసక్తి ... నాటిరకం ఆవులతో వ్యవసాయంకు లాభసాటి



మదనపల్లె, జూన్ 9 ప్రభాతవార్త :
నలభై ఏళ్ళ కిందట ఏ గ్రామంలోకి వెళ్ళినా, ఏ ఇంటి గడప తొక్కినా తొలుత కనిపించేది దేశవాలి(నాటి) పశుసంపదే. భారతదేశపు దేశవాలి పశుసంపదను ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు ఇక్కడ నుంచి వాటి బ్రీడ్‌ను తీసుకెళ్ళి అక్కడ పెంచుతున్నారు. ఆ దేశస్తులు మన ఆవులకు ఎంతో ప్రాము ఖ్యత ఇస్తున్నారు. మన దేశంలో మాత్రం ఇవి రోజు రోజుకు అంతరించిపోతున్నాయి. ఇవి ఏ వాతావరణంకు అయినా తట్టుకొంటాయి. ఎక్కువ కాలం జీవిస్తాయి. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న ఈ సంతతి కాలక్రమేనా అంతరించిపోతూ జర్సీ ఆవులు పోషణలోకి వచ్చాయి. ఎక్కడో అరుదుగా మాత్రమే ఈ దేశవాలి ఆవులు కనిపిస్తున్నాయి. అధికూడా కొందరు వీటి సంతతిని పెంచేందుకు మాత్రమే పోషిస్తున్నారు. వీటి ప్రాముఖ్యత గురించి ఈనాటి ప్రజానీకానికి తెలిస్తే ప్రతి ఒక్కరూ దేశవాలి ఆవులను పెంచేందుకు ఆసక్తి చూపుతారు. కాని వీటి ప్రాముఖ్యత గురించి ఎవరూ తెలియకపోవడంతో అధిక పాలిచ్చే జర్సీ ఆవులు, వ్యవసాయంను త్వరగా పూర్తి చేసేందుకు వినియోగిస్తున్న ట్రాక్టర్లపైనే మక్కువ చూపుతున్నారు. పొట్టిగా ఉన్న ఆవులు, భలంగా ఉండే గిత్తలు, ఎత్తైన ఎద్దులు, పొడివాటి కొమ్ములతో ఉన్న ఆవులతో అప్పట్లో వ్యవసాయం చేసేవారు.వీటి మీద ఎక్కువగా ఆధారపడేవారు. వ్యవసాయం, పాలు, ఇతర పనులకు వీటిని వినియోగిం చేవారు. కంప్యూటర్ యుగం రావడం, ఆధునికవ్యవసాయంపైన మక్కువ చూపడం, పాల దిగుమతులు ఎక్కువగా పెంచుకోవడం వల్ల రాను రాను దేశవాలి ఆవులను పోషించడం మానివేశారు. ప్రభుత్వం వీటి సంతతిని పెంచితే మునుపటి లాబా భారతదేశంకు దేశవాలి పశుసంపద కొరత తీరనున్నది.

మదనపల్లె ప్రాంతాల్లో మొదలైన పెంపకాలు : దేశవాలి ఆవులను పెంచేందుకు మదనపల్లె ప్రాంతాల్లో మొద లెట్టారు. గతంలో ఈ ప్రాంతంలో వాతావరణానికి తట్టుకునే దేశవాలి పశుసంపదనంతా ఇక్కడికి తీసుకొచ్చి పెంచుతున్నారు. సేద్యంతో పని లేకపోయినా, పాలు తక్కువ ఇస్తున్నా వీటిని పోషిస్తున్నారు. ఇందుకు ఒకటే కారణం. భారతదేశానికి ఎంతో గుర్తింపునిచ్చే ఈ నాటీఆవులను పెంచాలన్న లక్ష్యంతో ఎక్కడెక్కడ నుంచో తీసుకొచ్చి ప్రత్యేకంగా వీటిని పోషిస్తున్నారు. ముఖ్యంగా రుషివ్యాలీ, సిటిఎం సమీపంలోని ప్రకృతి వనం, చీకలుబైలు, పోతబోలు, పలమనేరు, పీలేరు, వాల్మీకిపురం, నిమ్మనపల్లె, రామసముద్రం వంటి ప్రాంతాల్లో దేశవాలి ఆవులు దర్శనమిస్తున్నాయి. వీటి కోసం ప్రత్యేకంగా గడ్డి, షెడ్లు ఏర్పాటు, ఇతర సౌకర్యాలను కల్పించి పెంచుతున్నారు.

ప్రకృతి వనంలా ఉన్న దేశవాలి ఆవులు : కనుమరుగు అవుతున్న దేశ వాలి పశుసంపదను ఇక్కడ పెంచు తున్నారు. గుజరాత్‌కుచెందిన జుర్, కాంక్రేజ్, రాజస్థాన్‌కు చెందిన థార్‌పార్కర్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒంగోలుజాతి, పుంగనూరు గిత్త, కర్నాటకాకుచెందిన హళ్ళీకర్, మల్‌నాడ్, కాంగ్‌యామ్, మహారాష్ట్రకు చెందిన దేవిని, పంజాబ్‌కు చెందిన సాహీవాల్ రకాలైన మేలుజాతి పశుసంపదను పెంచుతున్నారు. ఇక్కడ 45 పాడి, ఎద్దులు ఇక్కడ ఉంటున్నాయి. పొలంలోని మూడు బోర్లు నుంచి వచ్చే నీటితో గడ్డిని పెంచుతూ ఈ జాతి ఆవులను పెంచుతున్నారు. ఇప్పుడు ఎక్కడచూసినా విదేశీకి చెందిన జర్సీ ఆవులే కనపడుతున్న తరుణంలో దేశావాలీ పశుసంపదను ఇక్కడ పెంచుతున్నారు. వీటి నుంచి వచ్చే పాలనే తాగుతున్నారు. గంజరం, పేడ, వేపాకుతో జీవావృతం తయారుచేస్తున్నారు. పచ్చగడ్డి దొరికే ప్రాంతాల్లో వీటిని మేపరులతో పోషిస్తున్నారు.

దేశవాలి సంపదను కాపాడాలి : రైతు ఎంసివి ప్రసాద్ దేశవాలి పశుసపందను ప్రతి ఒక్కరూ కాపాడాలి. ప్రభుత్వం కూడా వీటి సంతతని పెంచేందుకు ఆసక్తి చూపాలి. పోషించే రైతులకు రాయితీలు, బ్యాంకు రుణం ఇప్పించాలి. మన దేశానికి చెందిన ఆవులను కాపాడుకోకపోతే భవిష్యత్తులో ఇంతకంటే దారుణం మరోకటి ఉండదు. ఎక్కడ చూసినా జర్సీ ఆవులే కనపడుతున్నాయి. మన ఆవులు కనపడేలా చూడాలి.



# రామోజీకి కన్నీటి వీడ్కోలు

**అశేష అభిమానుల అశ్రుతర్పణం మధ్య అధికార లాంఛనాలతో అంత్యక్రియలు**

**కిషన్‌రెడ్డి, చంద్రబాబు, జస్టిస్ ఎన్వీ రమణ, మంత్రులు తుమ్మల, జూపల్లి, సీతక్క, గిరీష్ సంఘీ సహా పలువురు ప్రముఖులు హాజరు**

**స్వయంగా పాడె మోసి రామోజీకి శ్రద్ధాంజలి ఘటించిన చంద్రబాబు**



ఫిల్మ్‌నగర్‌లో రామోజీరావు పార్థివదేహానికి అంత్యక్రియల దృశ్యం



అంత్యక్రియల వద్ద పోలీసులు గౌరవ వందనం సమర్పిస్తున్న దృశ్యం

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్) జూన్ 9, ప్రభాతవార్త:** రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్ రామోజీరావు అంతిమయాత్ర ముగిసింది. రామోజీ ఫిల్మ్‌సిటీలోని నివాసం నుంచి ప్రారంభమైన యాత్ర.. ఆయన ముందే సిద్ధం చేసుకున్న స్మారక కట్టడం వరకు కొనసాగింది. అక్షర యోధుడికి కడసారి వీడ్కోలు పలికేందుకు వివిధ పార్టీలకు చెందిన నేతలు, రామోజీ గ్రూపు సంస్థల ఉద్యోగులు, ప్రజలు తరలివచ్చారు. రామోజీరావు పార్థివదేహం వద్ద కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. ఫిల్మ్‌సిటీలోని రామోజీ గ్రూపు కార్యాలయాల మీదుగా స్మారక కట్టడం వరకు అంతిమయాత్ర సాగింది.

**అంతిమయాత్రలో కుటుంబసభ్యులు**

అంతిమయాత్ర వాహనంపై కుమారుడు, ఈనాడు ఎండి సిహెచ్.కిరణ్, కోడళ్లు శైలజాకిరణ్, విజయేశ్వరి, మనవరాళ్లు సహరి, బృహతి, దివిజ, కీర్తి సోహన, మనవడు సుజయ్, కుటుంబసభ్యులు ఉన్నారు. వీరితోపాటు సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర మాజీమంత్రి, ఎమ్మెల్యే సుజనా చౌదరి తదితరులు వాహనంపై ఉన్నారు.

**రామోజీరావు పాడె మోసిన టిడిపి అధినేత చంద్రబాబునాయుడు**

రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్ రామోజీరావు అంతిమయాత్ర స్మృతివనం వద్దకు చేరుకుంది. ఫిల్మ్‌సిటీలోని నివాసం నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర.. రామోజీ గ్రూపు సంస్థల కార్యాల యాల మీదుగా స్మారక కట్టడానికి చేరింది. అంత్యక్రియలకు టిడిపి అధినేత చంద్రబాబు హాజరయ్యారు. స్మృతివనం వద్ద నివాళులర్పించిన అనంతరం రామోజీరావు పాడె మోశారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు, సినీ ప్రముఖులు, రామోజీ గ్రూపు సంస్థల సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**అధికార లాంఛనాలతో రామోజీ అంత్యక్రియలు**

అక్షర యోధుడు, రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్ రామోజీరావు అంత్యక్రియలు ముగిశాయి. తెలంగాణ ప్రభుత్వ అధికార లాంఛనాలతో పూర్తి చేశారు. గౌరవ సూచకంగా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. రామోజీ ఫిల్మ్‌సిటీలోని విశాలమైన ప్రాంతంలో ఆయన నిర్మాణం చేయించుకున్న ఆ స్మృతి కట్టడం వద్దే అంతిమ సంస్కారాలు పూర్తిచేశారు. రామోజీరావు చితికి కుమారుడు, ఈనాడు ఎండి సిహెచ్ కిరణ్ నిప్పంటించారు. రామోజీ గ్రూపు సంస్థల సిబ్బంది, అభిమానుల 'జోహార్ రామోజీరావు' నినాదాల మధ్య అంత్యక్రియలు ముగిశాయి.

**అంత్యక్రియల్లో పాల్గొన్న ప్రముఖులు**

అంత్యక్రియల్లో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్‌తోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధానన్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, వార్త సిఎండి డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ, తెలంగాణ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక్కతో పాటు బిజెపి ఎంపిలు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ తదితరులు హాజరయ్యారు. కేంద్ర మాజీమంత్రి సుజనాచౌదరి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రత్తిపాటి పుల్లారావు, చింతమనేని ప్రభాకర్, రఘురామ కృష్ణరాజు, అరిమిల్లి రాధాకృష్ణ, వెనిగండ్ల రాము, పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

# దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి గోపాలకృష్ణారావు దంపతులకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూన్ 9, ప్రభాతవార్త :** దుర్గమ్మను ఆదివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి గోపాలకృష్ణారావు దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన చిట్టూరి యఘ్నేశ్వర నారాయణ గుప్తా మరియు ఆయనకుటుంబ సభ్యులు రు.1,01,116 ల విరాళాన్ని ఆదివారం అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపం డితులు వేదాశీర్వచనం పలికారు.

**భక్తుల రద్దీ:** దుర్గమ్మ దర్శనానికి భక్తులు ఆదివారం కావడంతో పెద్దఎత్తున తరలివచ్చారు. వారికి త్వరితంగా దర్శనమయ్యేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు స్వయంగా మజ్జిగ పంపిణీ చేశారు.

**అలరించిన నృత్యనీరాజనం:** దుర్గమ్మ ఆలయంలోజరిగే నృత్యనీరాజనం కార్యక్రమంలో ఆర్‌ఎస్‌వై రాజేశ్వరి శిష్యబృందం నృత్య ప్రదర్శన ఆదివారం భక్తులను అలరించింది.

**ఆదాయం రు.51లక్షలు:** దుర్గమ్మ ఆలయానికి వచ్చే భక్తులు ఆదివారం కొనుగోలు చేసిన పలు రకాల సేవా టికెట్ల ద్వారా రు.51,03,032ల ఆదాయం లభించినట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు.

# గనుల శాఖ, ఏపీఎండీసీ కార్యాలయాలు సీజ్

**విజయవాడ,జూన్9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ గనుల శాఖ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ) వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా జంట పదవులు నిర్వహిస్తున్న వెంకటరెడ్డిపై ఏపీ ప్రభుత్వం చర్యలను చేపట్టింది. ఇప్పటికే పలు అభియోగాలతో ఆయనను బదిలీ చేసింది. ఈ నేపథ్యంలోఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని గనులశాఖ కార్యాలయం, తాడిగడప సమీపంలోని రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ కార్యాలయాలను ప్రభుత్వం తమ ఆధీనంలోకి తీసుకుని సీజ్ చేసింది. కార్యాలయంలోని అన్ని విభాగాలను పోలీసులు సోదాలు చేసి పూర్తిగా తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. కీలకమైన ఫైళ్లు, హార్డ్‌డిస్క్‌లు, ఇతర సమాచారం బయటకు వెళ్లకుండా ఉండేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కథనాలు వెలుగులోకి వచ్చాయి. ప్రభుత్వం ఈ విషయంలో శాఖాపరంగా కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అప్పటి వరకు ఆఫీసు మూసేఉంటుందని ఉన్నతాధికార వర్గాలు తెలిపాయి. కాగా, గనుల శాఖ ఆధ్వర్యంలో ఇష్టానుసారంగా బీచ్‌శాండ్, బెరైటీస్, ఇసుక, బొగ్గు, ఇతర ఖనిజాల వేలం, టెండర్లు, అమ్మకాలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. తద్వారా వేల కోట్ల అవినీతి జరిగిందనే విమర్శలు ఉన్నాయి. వైసీపీ ముఖ్యులకు వెంకటరెడ్డి భారీ లబ్ధి చేకూర్చారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ పరిణామాల నడుమ గనుల శాఖ డెరెక్టర్‌గా, ఎండీసీ ఎండీగా యువరాజ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఏపీఐఐసీ భవనంలోని తన కార్యాలయంలో గనుల శాఖ అధికారుల సమక్షంలో ఆయన చార్జ్ తీసుకున్నారు. అనంతరం గనుల శాఖ కార్యకలాపాలు, చేపట్టిన ప్రాజెక్టులు, కీలక అంశాలపై రెండు గంటల పాటు సమీక్ష నిర్వహించారు. పలు కీలకంశాలను ఈ సమావేశంలో ప్రస్తావించారు.

**వీసీలు హెడ్ క్వార్టర్స్ దాటి వెళ్లద్దు- ఉన్నత విద్యాశాఖ ఆదేశాలు**

ఏపీలో ప్రభుత్వం మారాక శరవేగంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. కూటమి ఘన విజయం సాధించింది. త్వరలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. ఈ క్రమంలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. నిన్నటికి నిన్న ఉన్నతాధికారుల సెలవులను రద్దు చేయగా ఇప్పుడు ప్రభుత్వ యూనివర్సిటీల ఉపకులపతులు హెడ్ క్వార్టర్స్ దాటి వెళ్లద్దని ఉన్నత విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. షెడ్యూల్ ప్రకారమే ప్రవేశాలు నిర్వహించాలని ఆదేశించింది. ఏవైనా సమస్యలు ఉంటే కలెక్టర్, ఎస్పీలను సంప్రదించి పరిష్కరించుకోవాలంది. శాఖాపరమైన సమస్యలకు ఉన్నత విద్యాశాఖను సంప్రదించాలని సూచించింది. ఇటు ఆంధ్ర వర్సిటీలో కీలక దస్త్రాలు మాయం అని పత్రికల్లో వచ్చిన వార్తలను అవాస్తవమని రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. అలాగే రాష్ట్రానికి డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారుల విషయంలోనూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త ప్రభుత్వం బాధ్యతలు చేపట్ట నుండటంతో డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులను రిలీవ్ చేయకూడదని నిర్ణయించిన విషయం తెలిసిందే. మున్ముందు ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయోనని అధికార వర్గాల్లో గుబులు మొదలైందని పలువురు చర్చించుకుంటున్నారు.

# హ్యాక్ ఐ యాప్‌ను హ్యాక్ చేసిన ఢిల్లీ నేరగాడి అరెస్టు

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:**రాష్ట్రంలో సంచలనం రేపిన పోలీసు శాఖలోని కీలకమైన హ్యాక్ ఐ యాప్‌ను హ్యాక్‌చేసి అందులోని సమాచారాన్ని బహిరంగంగా వేలం వేసిన ఢిల్లీకి చెందిన నేరగాడిని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. ఇంతకుముందు ఢిల్లీలో ఆధార్‌కార్డుల వివరాలు భద్రంగా వుండే సర్కారు యాప్‌ను ఇదే తరహాలో హ్యాక్‌చేసి అందులోని సమాచారాన్ని లీక్‌చేసినట్లు తేలింది. వివరాలను డిజిపి రవిగుప్తా ఆదివారం మీడి యాకు వెల్లడించారు. రాష్ట్ర పోలీసు శాఖలో హాక్ ఐ ప్రత్యేకత గురించి తెలిసిందే. మొబైల్ అప్లికేషన్‌గా వున్న ఈ యాప్‌ను మహిళలతో పాటు అనేకమంది పోలీసులకు నేరుగా ఫిర్యాదు చేసేందుకు వాడుతుండడం విదితమే. హాక్ ఐ యాప్ ఏర్పాటయ్యాక మహిళలతోపాటు అనేక మంది బాధితులు నేరుగా పోలీసులకు యాప్ ద్వారా ఫిర్యాదు చేయడం సులభతరంగా మారింది. ఈ యాప్‌ను వారంరోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు హ్యాక్‌చేసి ఇందులోని సమాచా రాన్ని బహిరంగ పరచి వాటిని వేలంవేస్తున్నట్లు సోషల్ మీడియా లో వెల్లడించడం సంచలనం రేపింది. దీనిపై సైబర్‌సెక్యూరిటీ బ్యూరో అధికారులు కేసు నమో దుచేసి ప్రత్యేక ఉపకరణాలను వాడి హాక్ ఐ యాప్‌ను ఎవరు హ్యాక్ చేశారనే దానిపై విచారిం చగా ఢిల్లీకి చెందిన ఓ నేరగాడు ఈ నేరానికి పాల్పడినట్లు తేలింది. గత యేడాది ఢిల్లీ రాష్ట్రం లో ఆధార్ కార్డుల సమాచారం వుండే ఓ యాప్‌ను ఇతడు హ్యాక్‌చేసి సమాచారాన్ని బహిరంగ పరిచినందుకు అరెస్టుచేశారు. అయితే బెయిల్‌పై వచ్చిన ఇతను వారంక్రితం తెలంగాణ పోలీసు విభాగంలోని హాక్ఐ యాప్‌ను హ్యాక్ చేసి అందులోని సమాచారాన్ని చోరీచేశాడు.

## తెలంగాణ రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రిబ్యునల్ చైర్‌పర్సన్‌గా జస్టిస్ ఎ.రాజశేఖర్‌రెడ్డి

**సభ్యులుగా ప్రదీప్‌కుమార్‌రెడ్డి, రిటైర్డ్ ఐఎఎస్ చిత్రా రామ చంద్రన్ నియామకం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 9:** తెలంగాణ రియల్ ఎస్టేట్ అప్పి లేట్ ట్రిబ్యునల్ చైర్‌పర్సన్‌గా జస్టిస్ ఎ.రాజశేఖర్‌రెడ్డి(రిటైర్డ్), తెలంగాణ రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రిబ్యునల్ సభ్యులుగా పల్లె ప్రదీప్‌కుమార్‌రెడ్డి (అడ్వకేట్, జ్యూడిషియల్ మెంబర్), రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చిత్రారామచంద్రన్ (టెక్నికల్, అడ్మినిస్ట్రేటివ్ మెంబర్) బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ ప్రభుత్వ జిఒ నం.67 ద్వారా జస్టిస్ ఎ.రాజశేఖర్‌రెడ్డి ట్రిబ్యునల్ చైర్మన్‌గా, జిఒ నెం.68 ద్వారా సభ్యులుగా ప్రదీప్‌కుమార్‌రెడ్డి, చిత్రా రామచంద్రన్ నియమిస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీచేయగా, వారు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అప్పిలేట్ ట్రిబ్యునల్ చైర్‌పర్సన్, సభ్యులకు 'రెరా' అథారిటీ చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ, సభ్యులు కె.శ్రీనివాస్‌రావు, జె.లక్ష్మీనారాయణ, పుష్ప గుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. అనంతరం అప్పిలేట్ ట్రిబ్యునల్ చైర్‌పర్సన్, సభ్యులతోపాటు రెరా అథారిటీ చైర్మన్, సభ్యులు సమావేశమై చర్చించారు. కార్యక్రమంలో 'రెరా' అడ్జుడికేటింగ్ ఆఫీసర్ లతీఫ్-ఆర్- రెహమాన్, 'రెరా' జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, పరి పాలనాధికారి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పోటెత్తిన భక్త జనం : సామాన్య భక్తులకు తిప్పలు

## రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు



**శ్రీకాళహస్తి,జూన్ 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు కడలి తరంగాల్లా కదలి వచ్చారు. ఆలయంలో నిర్వహించే రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకొని బాధల నుంచి విముక్తి పొందటానికి ప్రయత్నిస్తున్నారు. ఆదివారం ఈ పూజలు జరిపించుకున్న భక్తులు దర్శనాలకు తిప్పలు పడ్డారు.

**రోజుకో విధానం :** ఆలయంలో అధికారులు రోజుకోక విధానం అమలు చేస్తున్నారు. కంచుగడప నుంచి ఎటు చూసినా క్యూలైన్లు ఏర్పాటు చేయటంతో గందరగోళంగా మారింది. ఈ గేట్ల మాయాజాలంతో ఎవరు ఎటు వెళ్ళాలో దర్శనాలకు అవకాశం మెంతో తెలియని స్థితి చోటు చేసుకుంది. ఇక ఆలయంలోపలకు వెళ్ళటానికి ఏర్పాటు చేసిన గేట్లునుంచి ఎవరు ఎటు వెళుతున్నారు. అంతుచిక్కని ప్రశ్న. ఎవరు విఐపిలో ఎవరు సామాన్య భక్తులో తెలియలేదు. గతంలో దళారుల దందా విచ్చల విడిగా సాగింది. ప్రస్తుతం శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. దాంతో దళారులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఆదివారం నుంచి ప్రత్యేక దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించే వారితో వచ్చే దళారులను కంచుగడప వద్ద కట్టడి చేసారు. దాంతో భక్తులు అనందంగా భావిస్తున్నా, దళారులు మాత్రం గింజుకుంటున్నారు. శ్రీకాళ హస్తీశ్వరాలయంలో సంస్కరణలు ప్రవేశ పెడు తున్నారు. కానీ పర్యవేక్షించే దిక్కు కరువయ్యారు. దాంతో సంస్కరణలు కేవలం ఫైళ్లకే పరిమితమౌతున్నాయి. ఇక్కడప్రోటోకాల్ దర్శనాల పేరిట దర్శనాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమౌతున్నాయి.

**పట్టించుకోని ఇఓలతో వ్యవస్థ అస్తవ్యస్తం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వ్యవస్థ అస్తవ్యస్తంగా మారటానికి కారణం రెగ్యూలర్ ఇఓలు లేకపోవటం ఉద్యోగ విరమణ చేసే వారిని ఇక్కడ ఇఓలుగా నియమించుకోవటంతో వచ్చిన అధికారికి ఇక్కడి కొందరు సిబ్బంది ప్రలోభా లకు గురి చేస్తున్నారు. వారం రోజులుగా సంస్క రణలు అమలుకు నాయకుడు పట్టుపట్టడంతో భక్తులకు సంబరం, దళారులకు దుఖం అన్నట్లు మారింది. ఆలయంలో పని చేస్తున్న సిబ్బందికి లాడ్జిల్లో పని చేసే వారికి అవగాహన కుదుర్చుకొని ప్యాకేజిలు అమలు చేస్తున్నారు. ఆదివారం రాత్రి వచ్చే భక్తులకు గదులు ఇప్పించినపుడే ఒప్పందం కుదుర్చుకుంటారు. లాడ్జి రేటుతో పాటు ఆలయంలో ప్రత్యేక, సత్వర దర్శనాలకు ప్యాకేజిలు ఖరారు చేసుకుంటారు. ఉదయం దళారి నుంచి ఫోన్ దర్శనాలకు రాచబాటగా మారింది. అయితే తమ ఒప్పందాలు బయట పడకుండా పరిశీలనకు అధికారులు వచ్చే సమయంలో మాత్రం ఎక్కడ లేని నిబంధనలంటూ అమలు చేస్తున్నారు. ప్రకటనల్లో మాత్రం సామాన్యభక్తుల దర్శనాలకు పెద్ద పీట. ఆచరణలో అంతా పలుకుబడి మయం చేస్తున్నారు.

**30వేల మంది దర్శనం**

శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి సుమారు 30వేల మందిభక్తులు దర్శించుకున్నట్లు సాయంత్రం విడుదల చేసిన సమాచారంలో ఆలయాధికారులు పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలను 5వేల మంది పూజలు జరిపించు కున్నట్లు ప్రకటించారు. ఉదయం నుంచి 30వేల మంది దర్శించుకున్నట్లు ప్రకటించారు.

# ఐఐటి జెఈఈ అడ్వాన్స్ 2024 ఓపెన్ కేటగిరిలో 10లోపు 5 ఆలిండియా ర్యాంకులు శ్రీ చైతన్యవే




**హైదరాబాద్, జూన్ 9 ప్రభాతవార్త:** విడుదలైన ఐఐటి జెఈఈ అడ్వాన్స్‌డ్-2024 ఫలితాలలో ఆలిండియా మొదటి ర్యాంక్‌తో పాటు ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 4,5,6,9,10,12,14 ర్యాంకులతో శ్రీ చైతన్య తన ఆధిపత్యాన్ని కొనసాగింది. టాప్ ర్యాంకుల్లోనూ, మొత్తం ర్యాంకుల్లోనూ తిరుగులేని అగ్రస్థానంలో దూసుకెళ్లింది. ఆలిండియా 1వ ర్యాంకు రాఘవ శర్మ(242053073) ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 4వర్యాంకు రిథమ్ కేడియా (247025176), పుట్టి కుశాల్ కుమార్ 5వ ర్యాంకు(246150349), రాజదీప్ మిశ్ర 6వ ర్యాంకు(241016176), ధృవిన్ హేమంత్ దోషి 9వ ర్యాంకు(241106162), అల్లడబోయిన ఎస్‌ఎస్‌డిబి సద్విక్ సుహాస్ 10వ ర్యాంకు (246119101) సాధించారు. ఓపెన్ కేటగిరిలో 10లోపు 5 ర్యాంకులతో పాటు 100లోపు 30 ర్యాంకులు, 1000లోపు 202 ర్యాంకుల, వివిధ కేటగిరిల్లో 100లోపు 146, 1000లోపు 721 ర్యాంకుల, మొత్తం అర్హత సాధించిన విద్యార్థుల 3,728 శ్రీచైతన్య విద్యార్థులే. ఈసారి ఐఐటిల్లో మొదటి వరుసతో పాటు మొత్తం సీట్లలో అత్యధిక శాతం శ్రీచైతన్యదేనని నిరూపించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల అకాడమిక్ డైరక్టర్ సుష్మా మాట్లాడుతూ... దేశంలో నిష్ణాతులైన టాప్ ఫ్యాకల్టీతో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో నాణ్యమైన శిక్షణను అందిస్తూ అనితరసాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రో షెడ్యూల్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాకింగ్ సిస్టం ఇతంటి అద్భుతమైన ఫలితాలు సాధ్యమయ్యాయన్నారు. అందువల్లే ఐఐటి ప్రవేశాల కోసం దేశ వ్యాప్తంగా విద్యార్థులు శ్రీచైతన్యనే కోరుకుంటున్నారని వివరించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులు, వారి తల్లి తండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని సుష్మ అభినందించారు. 30 సంవత్సరాల వ్యవధిలో శ్రీచైతన్య ఆసియాలోనే అతిపెద్ద విద్యా సంస్థగా అవతరించింది.

## ఐఐటి జేఈఈ అడ్వాన్స్‌డ్ 2024లో డా.కెకెఆర్ గౌతమ్ పూర్వ విద్యార్థికి ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 5వ ర్యాంక్




**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త :** జేఈఈ అడ్వాన్స్‌డ్ 2024 పోటీ పరీక్షల ఫలితాలలో డా.కెకెఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు ఓపెన్ కేటగిరిలో 5, 55 ర్యాంకులు సాధించారు. పుట్టి కుషల్ కుమార్ ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 5వర్యాంకు, సతివాడ జ్యోతి రాదిత్య 55వ ర్యాంకులు సాధిం చారు. అంతేకాకుండా మొదటి 100 లోపు వివిధ కేటగిరిలలో 3, 5, 9, 12, 17, 26, 28,45, 55, 55, 64, 88, వంటి ర్యాంకులు 12 సాధించడం గమనార్హం. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి సంస్థ యాజమాన్యం అభినందనలు తెలియజేశారు.

## ఆలిండియా జెఇఇ-అడ్వాన్స్డ్2024లో 'శ్రీచైతన్య' విజయవాడ విజయకేతనం



సిద్ధార్థ్ రెడ్డి



జ్యోతిరాదియా



సాయిమోహిత్



సాయి నాగభూషణ్

**అమరావతి, జూన్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** జెఇఇ-అడ్వాన్స్డ్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు ఆలిండియా ఓపెన్ కేటగిరిలో10లోపు 4,5,6,9,10 ర్యాంకులతో విజయకేతనం ఎగురవేశారు. శ్రీ చైతన్య విజయవాడ విభాగం నుంచి ఆలిండియా ఓపెన్ క్యాటగిరీ 100వ ర్యాంకు లోపు నలుగురు విద్యార్థులు ఎన్.సిద్ధార్థరెడ్డి 34వ ర్యాంకు, ఎస్.జ్యోతిరాదియా 55వ ర్యాంకు, పివిఎస్ సాయి మోహిత్ 71వ రా ంకు, టివిఎస్ఎస్ నాగభూషణ్ 100వ ర్యాంకు సాధించారు. అదేవిధంగా ఆలిండియా ఓపెన క్యాటగిరీ 500 ర్యాంకు లోపు 27 మంది, ఆలిండియా క్యాటగిరీ 1000 ర్యాంకు లోపు 46మంది విద్యార్థులు సాధించారు. శ్రీచైతన్యలోని సూపర్-60, సి-120, సి-ఐపిఎల్ మరియు ఐపిఎల్-ఐసి ప్రోగ్రామ్స్ వల్లనే సాధ్యమైందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల యాజమాన్య ప్రతినిదులు అభినందించారు. ఈ విజయంలో ముఖ్యపాత్ర పోషించిన మా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి, విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఎగ్జిక్యూటివ్ ఎజిఎం మద్దినేని మురళీకృష్ణ, డీన్స్, ప్రిన్సిపాల్స్

## జెఈఈ అడ్వాన్స్‌డ్ 2024లో 6 ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌లతో నారాయణ ఆల్‌టైమ్ రికార్డ్!

# తెలుగు రాష్ట్రాలతో పాటు సౌత్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ నారాయణదే



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్9:** జెఈఈ-అడ్వాన్స్‌డ్ 2024 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు టాప్ ర్యాంకులతో మరోసారి సత్తా చాటారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో సందేశ్‌భోగాలపల్లి(హెచ్‌టి నెం. 246136003) 3వ ర్యాంక్,రాజ్‌దీప్ మిశ్రా(24106176),6వ ర్యాంక్,ఎం,బాలాదిత్య(245005057),11వ ర్యాంక్,రాఘవ్ శర్మ(242053073),12వ ర్యాంక్, బిస్మిల్ సాహు(242072080) 16వ ర్యాంక్,ఆర్యన్ ప్రకాశ్(241104226),17వ ర్యాంక్,అమోఘ్ అగర్వాల్(241050091) 20వ ర్యాంకుతో పాటు 27,28,31,33,40, 45,49,51,54,59,63,66,70,74,76,77, 82,85,87,89,90,91,94,99 వంటి టాప్ 100లోపు 31 ర్యాంకులు నారాయణ విద్యార్థులు కైవసం చేసుకునానరని నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ పి. సింధూనారాయణ, పి.శరణి నారాయణ తెలిపారు. అలాగే వివిధమ కేటగిరీలలో ఎం.బాలాదిత్య(245005057) ఓబీసీ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్, శ్రీచరణ్(246162014), పిడబ్ల్యూడీ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్,రాఘవశర్మ, జనరల్ ఈడబ్ల్యుఎస్ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్, బిస్వాన్ ఎస్‌సి ఆలిండియా ఫస్ట్ ర్యాంక్,సుముఖ్ ఎస్టీ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్,గుండా జ్యోష్మిత జనరల్ పీడబ్ల్యుఎస్ పిడబ్ల్యూడీ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌లతో ఏకంగా 6 ఆలిండియా ఫస్ట్ ర్యాంకులతో పెను సంచలనాన్ని సృష్టించిందని పేర్కొన్నారు, అలాగే ఆలిండియా అన్ని కేటగిరీల్లో ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 1,1,1,1,1,1,2,2,3,3,3, 4,4,5, 5,6,6,7,7,8 వంటి 10 లోపు 19 ర్యాంకులు 11,11,11,12,12,16,17,19,20,20 వంటి 20లోపు 29 ర్యాంకులు,100 లోపు 126 ర్యాంకులను కైవసం చేసుకుని ఐఐటి ఆశయాలను సాకారం చేయటంలో వేరెవ్వరూ నారాయణ సాటిలేరని,సాటిరారని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా దాదాపు 2,00,000 మందికి పైగా విద్యార్థులు పోటీపడిన ఈ పరీక్షా ఫలితాల్లో అత్యధిక సంఖ్యలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారని పేర్కొన్నారు.

అనితరసాధ్యమైన శిక్షణ,రీసెర్చ్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్‌లు,మైక్రోషెడ్యూల్,బెస్ట్ స్టడీ మెటీరియల్, ఇంటర్నల్ ఎగ్జామ్స్,ర్యాంకింగ్ సిస్టమ్, టాప్ ఫ్యాకల్టీతోనే ఇంతటి ఘన విజయానికి కారణాలని తెలిపారు. 8వ తరగతి నుంచే జెఈఈకి అవసరమైన శిక్షణ అందిం చటంతో పాటు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు.



కొత్త మంత్రులుగా ఎంపికైన ఎంపీలకు ప్రమాణ స్వీకారానికి ముందు తేనేటి విందు ఇచ్చి మాట్లాడుతున్న ప్రధాని మోడీ

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా..

### తేనీటి విందులోప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జూన్ 9:** ప్రధానిమోడీ ప్రమాణ స్వీకారానికి ముందు బిజెపినుంచి కాబోయే మంత్రులకు తేనీటి విందును ఏర్పాటుచేసారు. దేశ అభివృద్ధికోసం ఈభేటీలో మోడీనేతలకు కీలకసూచనలు చేసారు. కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారంచేసిన మరుక్షణమే బాధ్యతలపై దృష్టిసారించాలని దేశ అభివృద్ధికోసం చేపట్టిన ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా పనిచేయాలనిమోడీ దిశానిర్దేశంచేసారు. మంత్రులుగా కేబినెట్‌లోప్రమాణస్వీకారంచేసే అందరితోనూ మోడీ తన నివాసంలో భేటీ అయ్యారు. ప్రతి ఒక్కరు కూడా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందించాలనిసూచించారు.

మీకు అప్పగించిన బాధ్యతలన్నింటినీ చిత్తశుద్ధితో నిజాయితీతో పూర్తిచేయాలని, అలాంటి నేతలనే ప్రజలు విశ్వసిస్తారని గుర్తుంచుకోవాలని స్పష్టం చేసారు. అందరు ఎంపిలకు గౌరవం ఇవ్వాలని, వారి స్థాయిని గౌరవించాలని సూచించారు. వారంతా ప్రజలనుంచి ఎన్నుకోబడినవారని వారిని గౌరవిస్తేప్రజలను గౌరవించినట్లేనన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు,అధికారులనుసైతం గౌరవించాలన్నారు. సమిష్టిగా సమిష్టిస్ఫూర్తితో పనిచేయాలని, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. బిజెపి సీనియర్లు అమిత్‌షా, రాజ్‌నాథ్, నితిన్‌గడ్కరీ, పియూష్‌గోయల్, అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్, మన్సుక్ మాండవీయతదితరులు ఈ సమావేశంలోపాలొన్నారు. కేబినెట్‌లోకి కొత్తగా మనోహర్‌లాల్ ఖట్టర్, శివరాజ్‌సింగ్ చౌహాన్, బండిసంజయ్, రవ్‌నతీత్‌సింగ్ బిట్టు తదితరులున్నారు.



ప్రధాని మోడీ ప్రమాణస్వీకారానికి హాజరైన భూటాన్ ప్రధాని షెరింగ్ టొబ్గే, మాల్దీవ్స్ ప్రెసిడెంట్ మహ్మద్ మొయిజ్జు, నేపాల్ ప్రధాని పుష్పకుమార్ దహల్, మారిషస్ ప్రధాని ప్రవింద్ కుమార్ జగ్నాథ్

## కళింగ పీఠంపై తొలిసారి బిజెపి సిఎం

**భువనేశ్వర్, జూన్ 9:** ఒడిశాలో తొలిసారి ప్రభుత్వం ఏర్పాటుకు బిజెపి రెడీ అవుతోంది. జూన్ పదిన ప్రమాణస్వీకారం అనుకున్నారు. కానీ 12వ తేదీకి వాయిదావేసారు. ప్రధాని మోడీ బిజి షెడ్యూలు కారణంగా మార్పులు చేసారు. ప్రధానిగా మూడోసారి ప్రమాణం చేయడం, మరుసటిరోజు కొత్త ఎంపిలతో మోడీ భేటీ అవుతుండటంతో ఈనిర్ణయం తీసుకున్నట్లు బిజెపినేతలు జతిన్ మొహంతి, విజయ్‌పాల్ సింగ్‌లు వెల్లడించారు. బిజెపి శాసనసభా పక్ష సమావేశం కూడా జూన్ 11న జరగనుంది. ఈ క్రమంలోనే ఒడిశా కొత్త సీఎం ప్రమాణస్వీకార కార్యక్రమం వాయిదాపడింది. ఒడిశా కొత్తముఖ్య మంత్రి ఎవరనే విషయంపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. సీనియర్ బిజెపి నాయకుడు కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికైన సురేశ్‌పుజారి పేరు తెరపైకి వచ్చింది. ఢిల్లీ బయలుదేరి వెళ్లడంతో సీఎం ఆశావహుల జాబితాలో పూజారి పేరు ఉందనే అంచనాలున్నాయి. 2019 ఎన్నికల్లో బార్‌గఢ్ లోక్‌సభ స్థానంనుంచి గెలిచారు. తాజాగా అసెంబ్లీ ఎన్నికల్లో బ్రజారాజ్‌నగర్ అసెంబ్లీ స్థానంనుంచి గెలిచారు.

అయితే సీఎం ఎవరనే ఉత్కంఠ వీడాలంటే రెండురోజులు ఆగాలని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు మన్మోహన్ సమాల్ అన్నారు. బిజెపి పార్లమెంటరీ బోర్డు తుదినిర్ణయం తీసుకుంటుందన్నారు. రెండున్నర దశాబ్దాలపాటు రాష్ట్రాన్ని పాలించిన బిజుజనతాదళ్ తాజా అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలయింది. మొత్తం 147 అసెంబ్లీ స్థానాలకుగాను బిజెపి 78 చోట్ల గెలిచింది. ముఖ్యమంత్రి అభ్యర్థి పేరును చెప్పకుండానే ఎన్నికల్లో ముమ్మర ప్రచారంచేసిన కాషాయ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లను కైవసంచేసుకుంది.

## బంగ్లాదేశ్ ఎంపి హత్యకేసులో పురోగతి



**కోల్‌కత్తా,జూన్ 9:** పశ్చిమబెంగాల్‌లో హత్యకు గురయిన బంగ్లాదేశ్ ఎంపి అన్వరుల్ అజీమ్ అనర్‌కేసులో పోలీసులు కొంతప్రగతిని సాధించారు. ఆయన శరీరభాగాలకోసం జరిపిన అన్వేషణలో ఒక కాలువలో మానవ ఎముకలను గుర్తించారు. ఈకేసుకు సంబంధించి కీలక అనుమానితుడిని నేపాల్‌లో అరెస్టుచేసిన పోలీసులు భారత్‌కు తీసుకువచ్చారు. ఆతడు ఇచ్చిన సమాచారం మేరకు గాలింపుచేపట్టగా బాధితుడిగా భావిస్తున్న శరీరభాగాల ఎముకలు లభ్యమయ్యాయి. వైద్యులు ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో గాలింపు జరపగా ఆ కాలువలో మనిషికి సంబందించిన ఎముకలు లభ్యమయ్యాయి. వాటిని ఫోరెన్సిక్ పరీక్షకోసం పంపిస్తామని చెప్పారు. ఇతర శరీరభాగాలకోసం గాలింపు కొనసాగుతున్నదని పోలీసులు చెప్పారు. ఎంపి శరీరానికిసంబంధించిదిగా భావిస్తున్న సుమారు మూడున్నరకిలోల మాంసపు ముద్దను హత్యజరిగిన అపార్టుమెంట్‌సెప్టిక్ ట్యాంకులోనే గుర్తించారు. బంగ్లా ఎంపిని హత్యచేసిన అనంతరం ఆతడి శరీరభాగాలను ముక్కలుచేసి పడేసినట్లు పోలీసులు అనుమానిస్తున్న అంశం తెలిసిందే. అయితే కొన్ని ఇప్పటికే లభించినా అవి నిర్ధారించుకోవడం కష్టంగా ఉంది. దీనితో డిఎన్ఎ పరీక్ష నిర్వహించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఇందుకోసం బాధిత ఎంపి కుమార్తె బంగ్లాదేశ్‌నుంచి కోల్‌కతానతకు వస్తుననఆనరు. ఈ హత్యకోసం ఎంపి సన్నిహితుడే నిందితులకు సుమారు ఐదుకోట్లుచెల్లించినట్లు ప్రాథమిక దర్యాప్తులో

## నవీన్‌బాబు సేవలకే బిజెడిలో చేరా!

### విడియో విడుదలచేసిన వికె పాండియన్

**భువనేశ్వర్, జూన్ 9:** ఒడిశాప్రజలు తనను క్షమించాలని, బిజెడీ చీఫ్ నవీన్ పట్నాయక్ విధేయుడు వికె పాండ్యన్ వ్యాఖ్యానించారు. నవీన్ జీని శాసిస్తున్నట్లు ఆయన రాజకీయ వారసుడిగా ప్రచారం జరగడం ఎన్నికల్లో బిజెడి ఓటమి నేపథ్యంలో క్రియాశీల రాజకీయాలనుంచి తప్పుకుంటున్నట్లుప్రకటించారు. ఆదివారం ఇందుకు సంబంధించి విడియో సందేశం విడుదల చేసారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చానని, ఐఎఎస్‌లో చేరి ప్రజలకు సేవచేయాలనేది తన చిన్ననాటికోరిక అని చెప్పారు. భగవంతుడయిన జగన్నాథుడు దానిని తనకు అనుమతించారన్నారు. తన మూలాలు కేంద్రపారాకు చెందినవని తమిళనాడునుంచి ఒడిశాకు తాను వచ్చానన్నారు. వికె పాండ్యన్ ఒడిశా గడ్డపైకి వచ్చిన రోజునుంచే రాష్ట్రప్రజల ప్రేమ అపారమైన గౌరవం తనకు లభించాయన్నారు. తనకున్న ఏకైక ఆస్తి తన పూర్వీకులనుంచి సంక్రమించిందని అన్నారు. ఈ జీవితకాలంలో తాను సంపాదించిన అతిపెద్ద ఆస్తి ఒడిశాప్రజల ప్రేమ ఆప్యాయం ఆదరణ మాత్రమేనన్నారు. 12 ఏళ్ల కిందటే విఆర్‌ఎస్‌తీసుకుని తన గురువు అయిన నవీన్‌కు సహాయం చేసేందుకే బిజెడిలో చేరినట్లు పాండ్యన్ తెలిపారు. తనకు పదవి, అధికారం కోరికల్లేవన్నారు. బిజెడిలో కూడా ఏపదవిని నిర్వహించలేదన్నారు.

## ఫేక్ సిబిఐ, ఇడి పేరిట రూ.85 లక్షలు టోకరా

**న్యూఢిల్లీ, జూన్ 9:** బహుళజాతి సంస్థలో రిటైర్డ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ బోగస్ సిబిఐ, కస్టమ్స్, నార్కోటిక్స్, ఆదాయపు పన్ను అధికారులు అంటూ చెప్పిన వారికి భయపడి 85 లక్షలు సమర్పించుకున్న వైనం వెలుగులోకి వచినచంది. వీరంతా స్కైప్ ఆధారంగా భయపెట్టి బదలీచేయించుకున్నట్లు తేలింది. ఎపిలోని విశాఖపట్టణంలో ఇందుకు సంబంధించి కేసునమోదుకాగా ఈ మోసం ఢిల్లీలో కూడా జరిగింది. ఈ గ్యాంగ్ చెక్కురూపంలో సొమ్ముతీసుకుని రాణా గార్మెంట్స్ పేరిట ఉన్న కంపెనీకి బదలీచేసింది. ఈ కంపెనీకి హెచ్‌డిఎఫ్‌సి ఖాతా ఢిల్లీలోని ఉత్తమ్‌నగర్‌లో ఉంది. ఎఫ్ఐఆర్‌లో వివరాలప్రకారం పోలీసులు ఈ గాంగ్ హెచ్‌డిఎఫ్‌సి ఖాతానుంచి రాణా గార్మెంట్స్‌కు ఉన్న 105 ఖాతాలకు కొద్దికొద్దిగా బదలీచేసారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఉత్తమ్ నగర్‌బ్రాంచ్ కూడా పోలీసు ఫిర్యాదుచేసింది. మూడేళ్లు ఉండగానే తాను స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నానని విదేశాల్లో కొడుకును చదివించేందుకు చూస్తున్నట్లు తెలిపారు.




గతమేనెల రెండోతేదీ తనకు సెటిల్‌మెంట్ చేసారని, నాకుమారుడు వీసా అపాయింట్‌మెంట్ అదేనెల 17వ తేదీ ఉందని, అయితే మే 14వ తేదీ తనను ఈ గ్యాంగ్‌మోసం చేసి 85 లక్షలు పంపించాలని డిమాండ్‌చేసింది. విశాఖలోని క్రైమ్‌బ్రాంచ్ ఈకేసు నమోదుచేసింది. బ్యాంకులో ఉన్న కొందరు కూడా ఇందులో ఉన్నారని, ఈ గ్యాంగ్‌కు ఆయన ఖాతాకు సంబంధించి అన్నీ తెలిసిపోయాయని రిటైర్‌మెంట్ తర్వాత ఎంతమొత్తం వచ్చిందన్నది కూడా తెలుసుకుని ఆయన్ను భయపెట్టినట్లు తేలింది. సమీపంలోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకువెళ్లి చెక్కును వేయాలని కోరారన్నారు. ఢిల్లీలో ఉత్తమ్‌నగర్ బ్రాంచ్‌లో రాణా గార్మెంట్స్‌కు కెవైసి లేదని రాణాగార్మెంట్స్‌కు వెళ్లి చూస్తే ఆ స్థలంలో వేరొక కంపెనీ ఉందని రాణా ఓనర్ ఆచూకీ తెలియరాలేదని తెలిపారు. తనపేరు అనేక మనీలాండరింగ్; నార్కోటిక్స్ కేసుల్లో ఉందని, ఆధార్‌నెంబరు ఈ కేసులన్నింటితోను లింక్ అయి ఉందన్నారు.

బోగస్ డిసిపి మరో వ్యక్తికి కాల్‌చేసి తన సీనియర్ అధికారి అని చెపుతూ ఎఫ్ఐఆర్ ఫైల్‌చేయాలని ఆదేశిస్తున్నట్లు ఫోన్‌లో తెలిపాడు. విచారణలో తేలితే మొత్తం వెనక్కి ఇచ్చేస్తామని చెప్పారు. స్కైప్‌లో ఇంటరాగేషన్ అంటూ రెండురోజులపాటు నడిపించారని, ఇంటినుంచి బయటికి వెళ్లవద్దని, ఎవ్వరినీ పిలవవద్దనిచెప్పారన్నాడు. ఇలాంటి వాటితోనే తనను భయపెట్టి 85 లక్షలు కాజేసారని వాపోయాడు. కేసునమోదుచేసిన విశాఖ పోలీసులు వాట్సాప్‌కాల్స్‌కు స్పందించవద్దని హెచ్చరించారు. ఈ తరహా ఫిర్యాదులే తమకు సుమారు 300కోట్లకుపైగా మోసపోయినట్లు వచ్చాయని అన్నారు.

## ప్రమాణస్వీకారానికి ప్రతిపక్ష నేత హోదాలో ఖర్గే



**న్యూఢిల్లీ, జూన్ 9:** ఎన్డీయేనుంచి మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ఇతర కేంద్ర మంత్రుల ప్రమాణస్వీకారోత్సవానికి కాంగ్రెస్ పార్టీ తరపున ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే హాజరవుతున్నట్లు పార్టీప్రకటించింది. రాజ్యసభ ప్రతిపక్ష నేత హోదాలో ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమిలోని కీలకనాయకులతో సుదీర్ఘచర్చలు జరిపిన అనంతరం కాంగ్రెస్ ఈనిర్ణయానికి వచ్చింది. దీనితో ప్రమాణ స్వీకారోత్సవానికి కేవలం ఖర్గే మాత్రమే రానున్నట్లు స్పష్టం అయింది. మరోవైపు కూటమిలో భాగమైన తృణమూల్‌కాంగ్రెస్ పార్టీ ఈకార్యక్రమానికి హాజరుకాలేదు. కాగా ప్రమాణస్వీకారోత్సవానికి హాజరుకావాలని భారతీయ జనతాపార్టీ నాయకుడు ప్రహ్లాద్‌జోషి ఖర్గేకు ఆహ్వానం పలికినట్లు తేలింది. ముందురోజు పార్టీ నాయకుడు కెసి వేణుగోపాల్ కాంగ్రెస్ నాయకులకు ఎలాంటి ఆహ్వానాలు రాలేదని ప్రకటించిన సంగతి తెలిసిందే. విదేశీ నేతలకు ఆహ్వానం పలికిన ఎన్డీయే ప్రతిపక్షాన్ని విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్‌కూడా ఇదేవిదంగా స్పందించారు. ఆహ్వానాలు అందలేదని అందువల్లనే ఇండియా కూటమి హాజరు అయ్యే అంశం పరిశీలిస్తామన్నారు. కాగా రాజ్యసభ ప్రతిపక్ష నేత హోదాలో ఖర్గేకు ఆహ్వానం పంపించడంతో ఆయన హాజరవుతున్నట్లు పార్టీ ప్రకటన విడుదలచేసింది.

## శ్వేతసౌధాన్ని చుట్టుముట్టిన పాలస్తీనా మద్దతుదారులు



**వాషింగ్టన్, జూన్ 9:** అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం పరిసరాలు నిరసనలతో దద్దరిల్లాయి. గాజా-ఇజ్రాయెల్ యుద్ధం ముగించాలని, టెల్ అవీవ్‌కు అగ్రరాజ్యం మద్దతు ఆపేయాలని ఈ ఆందోళన జరిగింది. దాదాపు 35,000 మంది నిరసనకారులు దీనిలో పాల్గొన్నారు. వీటిని ముందే ఊహించిన అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. నిరసనలకు సంబంధించిన విడియోలు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. ఈ ఆందోళనల్లో పాల్గొన్న వారు చాలామంది ఎర్రని వస్త్రాలు ధరించి.. ఫ్రీ పాలస్తీనా, ఇజ్రాయెల్‌కు అమెరికా సైనిక సాయం ఆపేయాలని నినాదాలు చేశారు.

కొందరు ఆందోళనకారులు దాదాపు 2 మైళ్ల పొడవైన బ్యానర్‌ను శ్వేతసౌధం వద్ద ప్రదర్శించారు. ఆపరేషన్ రఫాలో ఇజ్రాయెల్ రెడ్‌లైన్ దాటడంపై నిరసనగా దీనిని ప్రదర్శించారు. యుద్ధం మొదలైన నాటి నుంచి రఫాలోనే పాలస్తీనా వాసులు తలదాచుకుంటున్న విషయం తెలిసిందే. పొగ వెదజల్లే వస్తువులను శ్వేతసౌధ ప్రాంగణంలోకి నిరసనకారులు విసిరేశారు. ఈ సమయంలో అధ్యక్షుడు జోబైడెన్, ఆయన సతీమణి జిల్ ఇంట్లో లేరు. ఫ్రాన్స్‌లో జరుగుతున్న డిడే స్మారక కార్యక్రమంలో పాలొననున్నారు.

మరోవైపు వాషింగ్టన్ డిసి మెట్రో పోలీసులు, సీక్రెట్ సర్వీస్ విభాగం దీనిపై స్పందిస్తూ.. తాము ఒక్కరిని కూడా అరెస్టు చేయలేదని వెల్లడించారు. నేరుగా శ్వేతసౌధానికి వెళ్లే రహదారి సహా పలు మార్గాలను మూసివేశారు. అమెరికాలో గత నెలలో పాలస్తీనా అనుకూల ఆందోళనలు మొదలయ్యాయి. విద్యాసంస్థల్లో తీవ్ర స్థాయిలో ఇవి జరుగుతున్నాయి. ఈ ఆందోళనల దెబ్బకు వంతెనలు, వైట్‌హౌస్‌కు దారితీసే రోడ్లను మూసేసి పోలీసులు ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.

## ముంబై విమానాశ్రయంలో తప్పిన పెనుప్రమాదం


**ముంబై, జూన్ 9:** వందలమంది ప్రయాణికులకు ముంబై విమానాశ్రయంలో పెనుప్రమాదం తప్పింది. ఓ ఇండిగో ఎయిర్‌క్రాఫ్ట్ ల్యాండ్ అవుతుండగా.. అదే రన్‌వేపై ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అవుతోంది. రెండింటికి మధ్య కొన్ని వందల మీటర్ల దూరమే ఉంది. ఈ ఘటనపై తక్షణమే స్పందించిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బందిని విధుల నుంచి తప్పించింది. రెండు విమానాలు ఒకే రన్‌వేపై ప్రయాణిస్తున్నాయి. ఇండోర్ నుంచివచ్చిన ఇండిగో విమానం ల్యాండ్ అవుతుండగా.. అదే సమయంలో ఎయిర్ ఇండియా విమానం తిరువనంతపురం వెళ్లేందుకు గాల్లోకి ఎగిరింది. ఈ ఘటనపై ఇండిగో స్పందించింది. తమ పైలట్ ముంబై ఎయిర్‌పోర్టు ఎటిసి సూచనలను తూచా తప్పకుండా పాటించాడని పేర్కొంది. 'జూన్ 8న ఇండిగో 6ఇ 6053 విమానానికి ఎటిసి నుంచి ల్యాండింగ్ క్లియరెన్స్ లభించింది. మాకు ప్రయాణికుల సురక్షితమే ముఖ్యం. ప్రొసిజర్ ప్రకారం ఈ ఘటనపై మేం రిపోర్టు చేశాం' అని ఒక ప్రకటనలో వెల్లడించింది. మరోవైపు ఎయిర్ ఇండియా కూడా ఈ ఘటనపై ప్రకటన విడుదల చేసింది. 'ఎఐ657 తిరువనంతపురం వెళ్లే విమానానికి ఎటిసి నుంచి క్లియరెన్స్ వచ్చిన తర్వాతే బయల్దేరాం. ఈ క్రమంలో సూచనల ప్రకారం మా విమానం టేకాఫ్ అయింది.

## హింసను ప్రోత్సహించడాన్ని ఏమాత్రం ఆమోదించం: కెనడా

**టొరెంటో, జూన్ 9:** హింసను ప్రేరేపించే పనులను ఏమాత్రం ఆమోదించబోమని కెనడా ప్రభుత్వం పేర్కొంది. గత వారం వాంకోవర్‌లో కొందరు ఖలిస్థానీ మద్దతుదారులు ఇందిరాగాంధీ హత్య చిత్రాలు ప్రదర్శించడంపై కెనడా పబ్లిక్ సేఫ్టీ మంత్రి డొమనిక్ ఎల్ లిబ్లెన్స్ స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఇటీవల ఇందిరాగాంధీ హత్య చిత్రాలను వాంకోవర్‌ల్ ప్రదర్శించారు. హింసను ప్రోత్సహించడాన్ని మేం ఎప్పటికీ ఆమోదించబోం' అని డొమనిక్ పేర్కొన్నారు. మరోవైపు ఇండో-కెనడీయన్ చట్టసభ సభ్యుడు చంద్ర ఆర్య మాట్లాడుతూ.. 'వాంకోవర్‌లోని ఖలిస్థానీ మద్దతుదారులు భారతీయ ప్రధాని ఇందిరాగాంధీ హత్యకు సంబంధించిన చిత్రాలను ప్రదర్శించారు. హిందూ కెనడావాసుల్లో భయాందోళనలు సృష్టించడమే వీరిలక్ష్యం. కొన్నేళ్ల క్రితం బ్రాంప్టన్‌లో చేసిన కుట్రకు ఇది కొనసాగింపు మాత్రమే. కొన్ని నెలల క్రితం అమెరికాకు చెందిన ఖలిస్థానీ వేర్పాటువాది పన్నూ మాట్లాడుతూ కెనడాలోని హిందువులు తిరిగి భారత్‌కు వెళ్లిపోవాలని బెదరించిన సంగతి తెలిసిందే.

## మంత్రిపదవులు దక్కని స్మృతిఇరాని, అనురాగ్‌ఠాకూర్,నారాయణ్‌రాణే!

**న్యూఢిల్లీ,జూన్ 9:** ప్రధాని నరేంద్రమోడీ కేబినెట్‌లోపనిచేసిన స్మృతి ఇరాని, అనురాగ్ ఠాకూర్, నారాయణ్‌రాణేలకు ఈసారి మంత్రి వర్గంలో ఛాన్స్ లభించలేదు. ఇరాని ఉత్తరప్రదేశ్‌లోని అమేథిలో పోటీచేసి 1.6 లక్షల ఓట్లతో పరాజయం చవిచూసారు. కాంగ్రెస్ కుటుంబ విధేయుడు కిశోరిలాల్‌శర్మ చేతిలో ఓడిపోయారు. గత ప్రభుత్వంలో ఆమె స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేసారు. ఐదేళ్లక్రితం కాంగ్రెస్‌కు పట్టుకొమ్మగా నిలిచిన అమేథిలో రాహుల్‌గాంధీని ఓడించి గెలిచారు. అలాగే హిమాచల్‌ప్రదేశ్‌లోని హమీర్‌పూర్‌నుంచి ఎన్నికైన అనురాగ్‌ఠాకూర్ క్రీడలు, సమాచార ప్రసార శాఖల మంత్రిగాపనిచేసారు. కొత్తప్రభుత్వంలో ఆయనకు మళ్లీ అవకాశం దక్కలేదు. అలాగే మహారాష్ట్రనుంచి ఎన్నికైన నారాయణ్‌రాణే గతంలో ఎంఎస్ఎంఇ మంత్రిగాపనిచేసారు. మహారాష్ట్రలోని రత్నగిరి సింధుదుర్గ్ నియోజకవర్గంనుంచి ఎన్నికయ్యారు. పురుషోత్తం రూపాలా, అర్జున్ ముండా, ఆర్కేసింగ్, మహేంద్రనాథ్ పాండే, అశ్వినికుమార్‌చౌబే, వికెసింగ్; సాధ్విని రంజన్ జ్యోతి, సంజీవ్ బల్యాన్, దర్శన జర్దోష్, వి.మురళీధరన్, మీనాక్షిలేఖిలకు ఈసారి ఛాన్స్‌రాలేదనే చెప్పాలి. ఈసారి గత కేబినెట్‌లోపనిచేసినవారు కొందరు వచ్చారు. మోడీకి అత్యంత సన్నిహితులుగా ఉన్న అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్; నిర్మలా సీతారామన్; ఎస్ జైశంకర్; నితిన్‌గడ్కరీ, మన్సుక్‌మాండవీయ, పియూష్‌గోయల్, అశ్విని వైష్ణవ్,ధర్మేంద్రప్రధాన్, భూపేంద్ర యాదవ్; ప్రహ్లాద్‌జోషి, కిరెన్ రిజిజు, సిఆర్‌పాటిల్, ఎల్. మురుగన్, హర్‌దీప్‌సింగ్‌పూరి, ఎంఎల్ ఖట్టర్; శివరాజ్‌సింగ్ చౌహాన్, గజేంద్ర సింగ్‌షెకావత్, సురేష్ గోపి, జితిన్‌ప్రసాదలకు చోటు లభించింది. ఇతర పార్టీలనుంచి హెచ్‌డికుమారస్వామి, జయంత్‌చ ఔదరి, ప్రతాప్ జాదవ్, రామ్‌మోహన్‌నాయుడు, సుధేష్‌వమతో, లల్లన్ సింగ్‌లున్నారు. రాజీవ్‌చంద్రశేఖర్ శశిథరూం చేతిలో కేరళలోని తిరువనంతపురంలో పోటీచేసి ఓటమి పాలయ్యారు. అయితే గత కేబినెట్‌లో ఉన్న సీనియర్లలో మెజార్టీ సంఖ్యాపరంగా పదవులు దక్కినట్లు సమాచారం.



ఆదివారం ఢిల్లీలో అసోం ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వశర్మను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపి ఈటల రాజేందర్

# తనివి తీరనిది మహాభారతం

– కమిటీ ఛైర్మన్ మద్దిరేవుల రమేష్‌రెడ్డి



**రామాపురం, జూన్ 9, ప్రభాతవార్త:** ఎంత విన్నా తనివి తీరనిది మహాభారతమని మహాభారతం కమిటీ ఛైర్మన్ మద్దిరేవుల రమేష్‌రెడ్డి స్థలదాత పట్టాభిరెడ్డి ప్రసాద్‌రెడ్డిలు అన్నారు. మండల కేంద్రమైన రామాపురంలో మహాభారత యజ్ఞాన్ని ఆదివారం కమిటీ ఛైర్మన్ మద్దిరేవుల రమేష్‌రెడ్డి, స్థల దాత అయోధ్యపురం పట్టాభిరెడ్డి, ప్రసాద్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహాభారత యజ్ఞం ఆదివారం నుంచి 18 రోజుల పాటు ఈనెల 26 వరకు పగలు తిరుపతి వాస్తవ్యులు కౌసల్య గారి హరికథ నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే రాత్రిపూట శ్రీ వెంకటేశ్వర నాట్య కళా మండలి బృందం పీలేరు వారిచే నాటక ప్రదర్శన ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ మహాభారత గ్రంథాన్ని రాయలసీమ ప్రాంతంలో 18 రోజుల పాటు మహాభారత యజ్ఞంగా రోజు హరికథ, పౌరాణిక నాటక ప్రదర్శనలు చేస్తూ ఇప్పటి వరకు 13 పూర్తి చేసి 14 మీద మహాభారత యజ్ఞాన కార్యక్రమాన్ని రామాపురంలో అన్ని వర్గాల ప్రజలు, అభిమానులతో నిర్వహిస్తుండడం గమనార్హం. ఈ మహాభారతం వ్యాస జనంతో హరికథ ప్రారంభించడం జరిగిందన్నారు. ఆదివారం ఉదయం యాదశాలలో కలిసి గణపతి పూజ, శ్రీకృష్ణ ద్రౌపతి, సమేత పాండవులు పోతురాజు విగ్రహాలకు పలు రకాల పూజలు, జపాలు, హోమాలు కమిటీ సభ్యులు నిర్వహించారు.

# షబ్బీర్‌కు నివాళులు అర్పించిన పుట్టా సుధాకర్ యాదవ్



**మైదుకూరు రూరల్, జూన్ 9, ప్రభాతవార్త:** శనివారం రాత్రి ప్రొద్దుటూరు ఓ ప్రవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించిన ఒనిపెంట షబ్బీర్‌కు పుట్టా సుధాకర్ యాదవ్, నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఒక నిబద్ధత కలిగిన పార్టీ కోసం ఎల్లవేళలా పనిచేసే షబ్బీర్ మరణ వార్త తనను కలిచివేసింది అని అన్నారు. షబ్బీర్ కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రస్తుత సమయంలో మనో ధైర్యముగా ముందుకు సాగాలని, కుటుంబ సభ్యులకు తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ఒనిపెంట ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ రేణుకా ఎల్లమ్మ జాతర



**గాలివీడు, జూన్ 9(ప్రభాతవార్త):** భక్తుల పాలిట కల్పవల్లిగా కొలిచిన వారికి కొంగు బంగారమైన శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. మండలంలోని నూలివీడు గ్రామంలో వెలసిన శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి జాతర శనివారం సద్దలకూడు నైవేద్యంతో ప్రారంభమై సాంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్ధరాత్రి చెక్కభజనలు, కోలాటం వంటి నృత్యాల మధ్య విద్యుత్ దీపాలతో అలంకరించిన చాందినీబండ్ల గ్రామోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెల్లవారుజామున మహిళలు బోనాల రూపంలో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

# నిత్యం పూజలందుకొంటున్న అక్కదేవతలు

**నిమ్మనపల్లె, జూన్ 9 ప్రభాతవార్త :** మదనపల్లె-నిమ్మనపల్లె మార్గాన వెలసిన అక్కదేవతలు భక్తులు కోరిన కోర్కెలు తీర్చే దేవతలుగా నిత్యం పూజలు అందుకుంటున్నారు. మదన పల్లె-నిమ్మనపల్లె మార్గంలో అక్కగార్ల కుంట కలదు. అక్కడ అక్కదేవతలు వెలిశారు. ఈ అక్కదేవతలు పక్కనే అభయ ఆంజనేయస్వామి కొలువు తీరాడు. దీంతో మదనపల్లె పట్టణ వాసులతో పాటు నిమ్మనపల్లె మండల వాసులు కూడా భక్తులు తరలి వచ్చి పూజలుచేస్తుంటారు. ఈ ఆలయ ఆవరణంలో 15 అడుగుల ఎత్తైన నాగదేవల పుట్ట, పంచముఖ ఆంజనేయుడు, నవగ్రహాలు, నాగదేవతలు, సీతారామ, లక్షణుల విగ్రహాలు, కళకళలాడే కొనేరు అందులో తామరపువ్వులు ఎంతో ఆహ్లాదాన్ని ఇస్తుంటాయి. ఇంకా దేవ గన్నేరు చెట్టు, బలపత్రాకులచెట్లు, కలదు. తడి బట్టలతో ప్రతి సోమవారం, శుక్రవారం పూజలు చేస్తే అక్కదేవతలు కోరిన కొర్కెలు భక్తులకు అనుగ్రహిస్తారని మహిళలు వరపడుతుంటారు. పిల్లలు కలగని వారు ఇక్కడ అధికంగా ముడుపులు, వరపడడం వంటివి చేస్తారు. అతి పురాతనమైన ఆలయం కావడంతో ఇక్కడికి భక్తులు అధిక సంఖ్యలో వస్తుండడం వివేషం. ఆహ్లాదకరమైనవాతావరణంలో విశాలమైన మామిడి తోటలో అక్కగార్లు ఆలయం కలదు. ముఖ్యంగా సోమ, శుక్రవారాల్లో ప్రత్యేకపూజలు జరుపుతారు.

# ప్రజా ప్రభుత్వానికి అభినందనలు వెల్లువ

రాష్ట్ర బిసిసెల్ ఉపాధ్యక్షులు మోడెం సిద్దప్ప



**మదనపల్లె, జూన్ 9 ప్రభాతవార్త :** ప్రజా ప్రభుత్వానికి రాష్ట్ర వ్యాప్తం గా అభినందనలు వెల్లువులా వస్తున్నాయని తెలుగుదేశం పార్టీ బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, 33వ వార్డు ఇన్‌చార్జ్ మోడెం సిద్దప్ప తెలిపా రు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ అరాచక పాలన భరించలేక ప్రజలు ఎన్నికల్లో వైకాపాకు చమరగీతంపాడి తెలుగుదేశం పార్టీని ఆదరించారన్నారు. ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ప్రజల సంక్షేమం కోసం తొలి సంతకాలు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా వృద్దుల పెన్షన్, మెగా డిఎస్‌సి, ల్యాండ్ టైటలింగ్‌పై తొలి సంతకాలు చేస్తా రన్నారు. దేశ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీకి అభినందనలు వచ్చాయన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతారన్నారు. మదనపల్లె జిల్లా ప్రకటనపైకూడా స్పందిస్తారన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా టిడిపి ప్రభుత్వం పనిచేస్తుం దన్నారు. మదనపల్లె ఎమ్మెల్యేగా షాజహాన్‌బాషా గెలుపుకు సహకరించిన టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులకు, కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు.

# ఉచిత గుండె వైద్యశిబిరానికి విశేష స్పందన



**పీలేరు, జూన్ 09 ప్రభాతవార్తః** పట్టణంలోని ఎస్వీడీలక్స్ సమీపంలోని ఎస్‌కేఆర్ ఆసుపత్రిలో ఆదివారం జరిగిన ఉచితవైద్యశిబిరంకు విశేషస్పందన లభించింది. ఈవైద్య శిబిరం నందు 66 మందికి గుండెజబ్బు ప్రాథమిక నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. మదనపల్లెకు చెందిన ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ ఎస్.ఆర్. బాషా ఆధ్వర్యంలో రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఉచిత వైద్యశిబిరానికి హాజరైన వారికి బీపీ, షుగరు. లిపిడ్ ప్రొఫైల్ బ్లడ్ కౌంట్సు, 2డీఎకో పరీక్షలు ఉచితంగా నిర్వహించి వాటిలోని ఫలితాల ఆధారంగా రోగులకు చికిత్స, మందులు అంద జేశారు. ఉచిత వైద్యశిబిరం నిర్వహణపై రోగులు సంతప్తి వ్యక్తం చేసి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కేఆర్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ ఎస్‌కేయం బాష, వైద్యులు ఆస్ఫియా , ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

– డా.అన్సారి



**చిట్వేలి, జూన్ 9, ప్రభాతవార్త:** వాతావరణ మార్పులు, రోజువారీ వర్షాలు వస్తున్న తరుణంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా అప్రమత్తంగా ఉండాలని మండల ప్రభుత్వ వైద్యులు డా.అన్సారి పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా నీటి నిల్వ లేకుండా చూడాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తీసుకోవడం మంచిదన్నారు. ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే సంబంధిత ఆరోగ్య కార్యకర్తకు తెలపాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ టీబీ వ్యాధి నివారించడానికి బీసీజీ టీకాను వేయించుకోవాలని తెలిపారు.

# డైరెక్టర్ పదవికి రాజీనామా

**దువ్వూరు, జూన్ 09, ప్రభాతవార్త:** మండల పరిధిలోని దాసరిపల్లె గ్రామానికి చెందిన గడ్డం భాగ్యలక్ష్మి ఏపీ వెనుకబడిన తరగతుల అభివృద్ధి, సంక్షేమం కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి ఆదివారం రాజీనామా చేసినట్లు ఆమె తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్‌ను స్థాపించారని కార్పొరేషన్‌లో రెండు సార్లు తనకు డైరెక్టర్ అవకాశం కల్పించేందుకు మైదుకూరు మాజీ శాసనసభ్యుడు ఎస్.రఘురామిరెడ్డి కృషి చేశారన్నారు. ప్రస్తుతం జరిగిన ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతో డైరెక్టర్ పదవికి రాజీనామా చేసినట్లు భాగ్యలక్ష్మి తెలిపారు. తన రాజీనామా లేఖను బీసీ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి అనతరామ్‌కు పంపినట్లు పేర్కొన్నారు.

# రాముడు గెలవడంతో మొక్కులు తీర్చుకుంటున్న చిట్లూరు నాయకులు



**రామాపురం, జూన్ 9, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా తరుపున రాయచోటి టీడీపీ శాసనసభ్యుడిగా మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి గెలుపొందాలని తమ కోరికలు నెరవేరాయని ఆదివారం చిట్లూరు పంచాయతీ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అనంతపురం గంగమ్మ తల్లి ఆలయం ఎదుట 101 టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి రాయచోటి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో చిట్లూరు గ్రామ ప్రజలు తమ మొక్కులను తీర్చుకుంటున్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారు గంగమ్మతల్లిని కోరుకున్నారు.

# మర్యాదపూర్వక కలయిక



**ప్రొద్దుటూరు క్రైం, జూన్ 9, ప్రభాతవార్త:** ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డిని ఆదివారం ప్రొద్దుటూరు డీఎస్పీ మురళీధర్, సీఐ నారాయణ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆక్స్‌ఫర్డ్ మెడికల్ క్యాంప్ నిర్వహణ భేష్

– మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్య



**తంబళ్లపల్లె, జూన్ 9, ప్రభాతవార్త:** మారుమూల ప్రాంతమైన తంబళ్లపల్లెలో బెంగళూరుకు చెందిన ఆక్స్ ఫర్డ్ మెడికల్ ఆసుపత్రి మరియు కాలేజ్, రీసెర్చ్ సెంటర్ యాజమాన్యం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించడం ప్రశంసనీయమని తంబళ్లపల్లె సీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్య, డాక్టర్ రిచర్డ్‌లు కొనియాడారు. ఆదివారం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహణ పరిశీలించి ఈ ఆసుపత్రి ఆయుష్మాన్ భవ, ఆరోగ్య పథకాలు కొనసాగించడంపై అభినందించారు. ఈ వవైద్య శిబిరంలో రోగులు పలు రకాల వవైద్య పరీక్షలు చికిత్సలు పొందారు. ఈ సందర్భంగా ఆక్ట్‌ఫర్డ్ ఆసుపత్రి వైద్య నిపుణులు పవన్ కుమార్, రవిశంకర్, సవిత, విశ్వాస్, మధేర, పల్లవి, నవీన్, డాక్టర్లు అక్షయ్, లిఖిత, నితేష్, కన్నిక, మైథలి, రవి, నాగప్రియ, వైష్ణవి, శ్వేతలు, ఆర్థోపెడిక్, ఈఎన్‌టీ, ఓబీజీ, పీడియాట్రిక్, ఆప్తమాలజీ, డెంటల్, జనరల్ సర్జన్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్యశిబిరంలో ఎకో టెక్నిషియన్, ఈజిసి టెక్నిషియన్‌తో పాటు స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్ట్ సిబ్బంది వైద్య సేవలు అందించారు. రోగులకు వైద్య సేవలు అందించడంతో పాటు వారికి భోజన, రవాణా వసతులు ఆసుపత్రి పీఆర్‌ఓ ఎన్.శంకర్ ఏర్పాటు చేశారు.

# ఘనంగా ఎస్‌టియు ఆవిర్భావ దినోత్సవం



**మదనపల్లెక్రైం, జూన్ 9 ప్రభాతవార్త :** పట్టణంలోని టివిరెడ్డి భవన్‌లో ఆదివారం ఘనంగా ఎస్‌టియూ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆసంఘ అధ్యక్షులు చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీయూ ఆవిర్భావ సందర్భంగా యూనియన్ విజయోత్సవాలపై వివరించారు. ఈసమావేశంలో రాష్ట్ర నాయకులు ఆర్‌వి.రమణ, కడియాల మురళి, కె.సుబ్బారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, నరసింహులు, బాచే లక్ష్మిపతి, భూపతి, మోహన్‌రెడ్డి, జయరామిరెడ్డి, బాలక్రిష్ణ, కెవి.రమణ, శివశంకర్‌రెడ్డి, వి.శ్రీనివాసులు, హరిప్రసాద్, ఖాజావలి, సమీ ఉద్దీన్, హరిబాబు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలో మహా భారతయజ్ఞం



**పీలేరు, జూన్ 09 ప్రభాతవార్తః** స్థానిక ఆర్టీసీ ప్రాంగణంలో ఆదివారం నుంచి 26వ తేదీ బుధవారం వరకు మహాభారత యజ్ఞం భాగవతారిని టి.రెడ్డికుమారి చే నిర్వహించడం జరుగుతుందని మహాభారత కమిటీ సభ్యులు తెలిపారు. ఉభయ దాతలు నాగరాజనాయక్ ఆధ్వర్యంలో సర్ప యాగం కథతో పగలు ప్రారంభించారు. పగలు హరికథా కాలక్షపం, రాత్రిపూట శ్రీవెంకటేశ్వర నాట్య కళామండలి బందంచే నాటకం జరుపబడునన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీదౌపదిదేవి కపా కటాక్షములు పాత్రులు కావలెనని కోరుచున్నాము.

# తంబళ్లపల్లెలో ప్రధాని మోదీ ప్రమాణ స్వీకార సంబరాలు



**తంబళ్లపల్లె, జూన్ 9, ప్రభాతవార్త:** ప్రధాని మోదీ ముచ్చటగా మూడో సారి ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం సందర్భంగా తంబళ్లపల్లెలో బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఆదివారం క్రాస్‌రోడ్డులో బీజేపీ సీనియర్ నాయకుడు మగ్గాలు లక్ష్మయ్య, బీజేపీ అసెంబ్లీ కోకన్వీనర్ శంకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానిగా మోదీ, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు సూపర్ సక్సెస్ కావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో జగన్ పాలనలో రావణ కాష్టంగా మారి రాష్ట్రం అప్పుల ఏపీగా మార్చారని ప్రజలు సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా సైతం లేకుండా చేసి బుద్ధి చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బబీజేపీ నాయకులు సుబ్బయ్య, రాఘవరెడ్డి, కృష్ణమూర్తి, రఘునాథ్‌రెడ్డి, అప్పిరెడ్డి, రాజారెడ్డి, టీడీపీ నాయకులు శశికుమార్‌రెడ్డి, సాంబశివారెడ్డి, శివకుమార్ నాయుడు, రామచంద్ర, కన్నెమడుగు, సురేంద్ర, వడ్డిపల్లె రెడ్డప్ప, మ్యూజికల్ శివ, పీర్లమాబు, మధుసూన్, జనసేన నాయకులు, మురళీ, మండలంలోని బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జేఈఈ అడ్వాన్సు ఫలితాలలో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో జిల్లా వాసికి 262వ ర్యాంకు



**బద్వేలు, జూన్ 9 (ప్రభాతవార్త) :** శనివారం విడుదల చేసిన ఐఐటీ జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో కడపజిల్లాకు చెందినకొత్తపల్లి తేజస్విత్‌రెడ్డి ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 262వ ర్యాంకు సాధించి రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ ప్రతిభ కనపరిచారు. ఇతని స్వస్థలము కలసపాడు మండలంలోని లింగారెడ్డిపల్లె గ్రామం. ఇతని తండ్రి విజయభాస్కర్‌రెడ్డి మైలవరం మండలం దొమ్మర నంద్యాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్నారు. అతని తల్లి మనోరాణి జమ్మల మడుగులలో బీసీ కళాశాల వసతిగృహంలో సంక్షేమాధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. తేజస్విత్ రెడ్డి విద్యాభ్యాసము రాయచోటి, రాజంపేట ప్రాంతాలలో జరిగింది. ఇంటర్మీడియట్ విద్య హైదరాబాద్‌లో పూర్తి చేశారు. ఈ సందర్భంగా ర్యాంకర్ తేజస్విత్‌రెడ్డి మాట్లాడుతూ ఐఐటీ చెన్నై లేదా ఐఐటీ ఖరగ్‌పూర్‌లో కంప్యూటర్ సైన్స్ బ్రాంచ్‌లోచేరి ఉత్తమ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావాలనేది తన ఆశయమన్నారు. అలాగే ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీనీ స్థాపించి పలువురికి ఉద్యోగాలు కల్పించడమే తన లక్ష్యమన్నారు.

# గంగమ్మతల్లి కరుణించు తల్లి

**లక్కిరెడ్డిపల్లె, జూన్ 9, ప్రభాతవార్త:** మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మతల్లికి ఆదివారం ఘనంగా భక్తులు గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగమ్మ తల్లి వర్షాలు కురిపించాలని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు, పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి జాతరలో జనం పోటెత్తారు క్యూలైన్లు కిక్కిరిచాయి, జాతర ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. చిరువ్యాపారులు, బెల్లపుచెరుకులు, గంగమ్మ జాతరలో ఆనవాయితి గంగమ్మ జాతరలో భక్తులు ఇబ్బందులు పడకుండా చలువపందిళ్ల త్రాగునీరు అన్ని ఏర్పాట్లు ఆలయ ప్రత్యేక అధికారి మారుతి ప్రసాద్ చేశారు. వచ్చిన భక్తులకు చేల్లు వంశీయులు అర్చకులు చంద్ర శ్రీనివాసులు యాదవ్ వచ్చిన భక్తులకు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి వచ్చిన భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మారుతి ప్రసాద్ యాదవ్ ఆలయ సిబ్బంది మధుసూదన్ రెడ్డి భక్తులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే రాంప్రసాద్‌రెడ్డి



**సంబేపల్లె, జూన్ 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పీఎన్ కాలనీ గ్రామం ఊటుపాలలెంలో తెదేపా నాయకులు బొల్లం వెంకటరమణ నాయుడు, కొండమర్ల రామచంద్ర, కొండమర్ల చంద్రలు ఇచ్చిన విందు కార్యక్రమానికి ఆదివారం రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హాజరయ్యారు. ఊటుపాలెంలో వెలసిన అనంతపురమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అశేష జనవాహినితో రాంప్రసాద్‌రెడ్డికి టీడీపీ కార్యకర్తలు గ్రామస్థులు టపాసులు పేల్చుతూ పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తల ప్రేమ అనురాగాలు ఎనలేనివన్నారు. ఊపిరి ఉన్నంత వరకు కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. రాయచోటి నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నాగేశ్వర్ నాయుడు, గోపాల్, టీడీపీ నాయకులు మండిపల్లి రాహుల్‌రెడ్డి, బల్లెం శ్రీరాములు నాయుడు, శివప్రసాద్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, నాగేశ్వర్ నాయుడు, మట్టి శ్రీనివాసులు నాయుడు, సుబ్బరాజు యాదవ్, బొడ్డు భాస్కర్, పోలు సూరి, పోలు సిద్దయ్య, పోలు రెడ్డప్ప, బసిరెడ్డి, నాగిరెడ్డి, శేషాద్రిరెడ్డి, హేమంత్, కొండమల్ల వెంకటాద్రి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు బండలాగుడు పోటీలు

**దువ్వూరు, జూన్ 09, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చల్లబసాయిపల్లె గ్రామం నందు సీఎస్ఐ చర్చి 3వ ఆలయ ప్రతిష్ట ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం ఎద్దులకు బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలలో 6పళ్ల ఎద్దులలోపు విభాగంనకు బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నామని ఈ పోటీలలో గెలుపొందిన వారికి వరుసగా 30వేలు, 20వేలు, 10వేలు, 7వేలు, 6వేలు బహుమతులు అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# బద్వేలులో ఎన్‌డీఏ విజయోత్సవ సంబరాలు



**బద్వేలు అర్బన్, జూన్ 9 (ప్రభాతవార్త) :** రాష్ట్రంలో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎన్‌డీఏ కూటమి విజయ బేరి మోగించడంతో బద్వేలులో తెలుగు యువత కడప పార్లమెంటు అధ్యక్షులు జహంగీర్ బాష ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిద్దవటం రోడ్డులోని మసీదు రూములలో కేక్ కట్‌చేసి సంబరాలు న్విహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబ్‌బాష, దాదాన భూపాల్‌రెడ్డి, హుస్సేన్‌పీరా లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జహంగీర్ బాష మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి ప్రజలు వైసీపీ అరాచక పాలనకు అంతం పలికారన్నారు. విడిపోయిన నవ్యాంధ్రప్రదేశ్ తిరిగి అభివృద్ధి పథంలో నడవాలంటే తిరిగి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకున్నారని 175సీట్లకుగాను కూటమికి 164 సీట్లు సాధించి పెట్టారన్నారు. ప్రజల నమ్మకంతో మరో ఐదేళ్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పాటూరు నరసింహారెడ్డి, బి.కోడూరు టీడీపీ నాయకులు షేక్ ముస్తఫా, మునిరెడ్డి, కేవిసుబ్బారెడ్డి, వడ్లపూటి నాగభూషణం, రమణయ్య, జేటి.చారి, పుష్పరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డాక్టర్ సుధను సత్కరించిన వైవీయూ ఈసీ మెంబర్




**బద్వేలు అర్బన్, జూన్ 9 (ప్రభాతవార్త) :** 2024 సార్వత్రిక ఎన్నికలలో బద్వేలు నియోజకవర్గం ఎమ్మెల్యేగా 18,567 ఓట్ల మెజార్టీని సాధించిన డాక్టర్ సుధను ఆదివారం యోగివేమన యూనివర్సిటీ ఈసీ మెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు, స్టేట్ ఆర్యవైశ్య మహిళా మండలి ఉపాధ్యక్షురాలు కొండపల్లి, వారి కుమారుడు కొండపల్లి సాయిలు కలిసి ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆమెకు ప్రజల ఆశీర్వాదం ఎప్పుడూ ఇలాగే ఉండాలని వారు ఆకాంక్షించారు. నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించి మరింత బద్వేలు నియోజకవర్గాన్ని అభివృద్ధిబాట పట్టించాలని వారు ఆకాంక్షించారు.